## నాలుగు సార్లు జరిగిన ప్రత్యేక ప్రజావాణిలో 160 ఫిర్యాదుల పరిష్కారం



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 3:-** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో బుధవారం ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఇతర ఉన్నత అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులను అందరిని ఒక్కదగ్గరకి తీసుకొని వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరించే లక్ష్యంగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి ప్రజావాణిలో తీసుకోచ్చి ప్రజలందరూ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన 4ప్రత్యేక ప్రజావాణిలో 285 ఫిర్యాదులు రాగా 160 పరిష్కరించామని, మిగిలిన 125 సత్వరం పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతి ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులు 20 రోజుల్లో పరిష్కరించాలని పెండింగ్ ఉండవద్దని ఆయన అన్నారు. ప్రజావాణిలో సుమారు 20 ఫిర్యాదులు వచ్చాయని వాటిలో సబ్ కలెక్టరేట్ 4, తహసీల్దార్ మిర్యాలగూడ, త్రిపురారారం నాలుగేసి, దామరచర్ల 2, వేములపల్లి, మాడ్గులపల్లి ఒక్కొకటి, మిర్యాలగూడ ఎంపిడిఓ 1, డిఆర్డిఓ 1, నీటిపారుదల శాఖ ఇఇ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓలకు ఒకొక్కటి ఫిర్యాదులు వచ్చాయని తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు ఎం.శేషగిరిశర్మ, డి.జితేందర్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, నీటిపారుదల శాఖ, మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎండి. అహ్మదుల్లా, బిక్షం, వెంకన్న, విద్యుత్ టూ టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ జి.రవీందర్ రెడ్డి, ఎఇ నవీన్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 3:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఇటీవల గణేష్ మండపం పైనుండి ప్రమాదవ శాత్తు పడి మృతి చెందిన పోత గళ్ళ సతీష్ కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మృతుడు కుటుంబ అన్ని పరామర్శించి వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, నాయకులు అంబరీష్ రెడ్డి, మన్నెం వెంకటరెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, ఫకీరు మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్యార సందీప్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్ గౌడ్, నాయకులు గుడిసె భూషణ్ గౌడ్, పెరమాండ్ల దానయ్య, కాదు అంజయ్య, కుక్క అరుణ్, గుత్తి బాల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## అవంతిపురం వినాయక మండపంలో అన్నదానం





**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 3:-**మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం కొండపై కొలువు దీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వరసిద్ధి వినాయకుని ఆలయంలో చత్రపతి శివాజీ యూత్ కమిటీ నిర్వహించిన 18వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు వేద పండితులు రాధాకృష్ణ అయ్యవారి పర్యవేక్షణలో బుధవారం తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్, రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, ఆర్ఐ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గాయత్రి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు బుధవారం గుమ్మడెల్లి చిన్న సోమయ్య దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 600 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోలిశెట్టి వీరయ్య, లింగంపల్లి రవి, నాగాటి సుధీర్ బాబు, లింగంపల్లి లక్ష్మణ్, గుమ్మడెల్లి భరత్, కుర్ర రామస్వామి, షేక్ రహీం, చిట్యాల సైదులు, గుజ్జా శీను, చదుర్ల సాగర్, కిషోర్, అరవింద్, అభిలాష్, మురళి, సాయిరాజు, అనిల్, కందాటి లక్ష్మయ్య, నరేష్, గ్రామ పెద్దలు చిమట పెద్ద మదర్, గుమ్మడెల్లి పెద్ద సోమయ్య, ఉప్పుతల్ల మహేష్, కుర్ర వెంకన్న, యాదమ్మ పాల్గొన్నారు.

## చౌకధరల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 3:-** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో ప్రజా పంపిణి వ్యవస్థ కింద చౌక ధరల దుకాణాన్ని బుధవారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన కొద్దీ కాలంలోనే పేద ప్రజల కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజా ప్రభుత్వంగా పేద ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కైల్యాబ్ నాయక్, నాగునాయక్, ఎన్. మట్టారెడ్డి, డి. రవితేజ, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..




## క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి చర్యలు

◆ తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్



**సిరిసిల్ల సెప్టెంబర్ 3 నవభూమి బ్యూరో:** క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు.బుధవారం క్రైస్తవ సంక్షేమం పై తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాస్టర్ లతో సమావేశం నిర్వహించారు.క్రైస్తవ బరియల్ గ్రౌండ్స్ అభివృద్ధి, భూ కేటాయింపు, చర్చి నిర్మాణ అనుమతులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, క్రైస్తవ మైనారిటీలకు కుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ, పీఎం 15 పాయింట్ ప్రోగ్రాం పై చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లితెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ,లి క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు ఏవైనా సమస్యలు ఉంటే సోమవారం జరిగే ప్రధాని కార్యక్రమంలో సమర్పించాలని, ప్రాధాన్యత అంశంగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,లి సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 571 అనుసరించి అవకాశం మేరకు భూ కేటాయింపులు చేయడం జరుగుతుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు భూ సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత లింకు డాక్యుమెంట్స్ సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.చర్చీల నిర్మాణానికి నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు 15 రోజుల లోగా జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రం 15 రోజులలో మీసేవ యాక్ట్ సిటీజన్ చార్టర్ ప్రకారం జారీ చేస్తామని అన్నారు. చర్చిల నిర్మాణానికి ఆన్లైన్లో అన్ని పర్మిషన్లు తీసుకున్న తర్వాత పనులు మొదలు పెట్టాలని అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవకాశం మేరకు పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రుణాలకు క్రిస్టియన్ మతం తీసుకున్న వారు అందరూ అర్హులు అవుతారని అన్నారు.
సమావేశంలో పాల్గొన్న పాస్టర్స్ మాట్లాడుతూ జిల్లాలో క్రైస్తవుల కోసం స్మశాన వాటిక , కమ్యూనిటీ హాల్స్, చర్చిల నిర్మాణానికి అనువైన స్థలాలు కేటాయించాలని కోరారు. సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ.భారతి జిల్లాలోని పాస్టర్స్ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 5న జీపీఓలకు నియామకపత్రాలు జారీ

◆ మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలి

◆ అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి

◆ హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ




**సిరిసిల్ల సెప్టెంబర్ 3 నవభూమి బ్యూరో:** జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.తగిన అన్ని ఏర్పాట్లు చేయాలి జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 66 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ వెల్లడించారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ను నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు.
హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏ.ఓ. రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ బిసి రిజర్వేషన్ బిల్లులను వెంటనే ఆమోదించాలి

◆ బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున నాయకుల వినతి



**జన్నారం, నవభూమి :-**తెలంగాణలోని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, పురపాలికలు, నగరపాలక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై 50% పరిమితిని ఎత్తివేస్తూ బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు ఉద్దేశించిన పంచాయతీరాజ్ పురపాలక చట్టాల సవరణ బిల్లులు రెండింటిని రాష్ట్ర ప్రభుత్వము మంగళవారం రాజభవన్ కు పంపించింది. అని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు కోడూరి చంద్రయ్య పేర్కొన్నారు.ఆదివారం శాసనసభలో సోమవారం శాసనమండలిలో ఈ బిల్లులు ఆమోదం పొందాయి.వీటిని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం కోసం రాజ్ భవన్ కు రాష్ట్ర ప్రభుత్వం పంపించింది.
సోమవారం ఉదయమే రాష్ట్ర మంత్రులు అఖిలపక్ష నేతల బృందం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని కలిసి బిల్లులను ఆమోదించాలని ప్రత్యక్షంగా కలిసి కోరడం జరిగింది.ఈ నేపథ్యంలో గవర్నర్ వద్దకు చేరిన రెండు బిల్లులపై న్యాయ సలహా తీసుకోవాలని గవర్నర్ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది.గతంలో వచ్చిన బిల్లులపైన ఆయన తొలత న్యాయ సలహా తీసుకొని రాష్ట్రపతి ఆమోదానికి ఢిల్లీకి పంపించారు.తాజా బిల్లులపై ఆయన తీసుకునే నిర్ణయం పై ఉత్కంఠ నెలకొంది గవర్నర్ ఈ బిల్లులను ఆమోదించి రాష్ట్రంలోని బీసీ కులాల వారికి రిజర్వేషన్ల విషయంలో న్యాయం జరిగే విధంగా తక్షణం చర్య తీసుకోవాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తరఫున కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య , మూల భాస్కర్ గౌడ్, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ , జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ , ప్రధాన కార్యదర్శి సంద గోపాల్, పొనకల్ పట్టణ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, అప్పాల జలపతి, బాదం పెల్లి మాజీ ఎం పీ టీసీ కాసెట్టి రాజన్న, మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుర్ల రాజన్న , మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, పొనకల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పొడేటి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్‌తో సృజనాత్మకత ప్రోత్సాహం





**జనగామ నవభూమి ప్రతినిధి:** సైన్స్ ల్యాబ్తో సృజ నాత్మకత ప్రోత్సాహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఎన్జివోలకు ప్రత్యేక అభినందనలు తెలియ జేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.సైన్స్ ల్యాబ్లు విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తాయని అలాగేవారి సొంతఆలోచనలను రూపొందించు కోవడంలో సైన్స్ ల్యాబ్లు సహాయపడుతాయని కలెక్టర్ అన్నారు.అమెరికన్ ఇండియాఫౌండేషన్,అట్లాసియాన్ ఎన్జివోలు ముందుకు రావడం 15 లక్షలరూపాయలఖర్చుతోపెంబర్తి జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్లను ఎన్జీవో ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజుల్లో సైన్స్అండ్ టెక్నాలజీకి ఎక్కువ ప్రాధాన్యం ఉందని విద్యార్థులు ఆదిశగా ప్రత్యేక దృష్టి పెట్టి పరిజ్ఞానాన్ని పెంపొందించు కుంటే..భవిష్యత్తులో కొత్త కొత్త అవిష్కరణలకుశ్రీకారంచుట్టవచ్చుఆన్నారు.ఈల్యాబ్లను సద్వినియోగంతో రోజూరోజూకు అవగాహనను పెంచుకోవాలని జిల్లాలో పెంబర్తి జడ్పీ హైస్కూల్ ఒకమాడల్ స్కూల్ గా రూపుదిద్దు కోవాలన్నారు.విద్యార్థులుశాస్త్రీయ వాస్తవాల సిద్ధాంతాలను నేర్చు కోవడంతో పాటు వివరించడానికి సైన్స్ ల్యాబ్లు చాలా అవసరమని ఆన్నారు.విద్యార్థులకువారిస్వంత ఆలోచనలను రూపొందించు కోవడానికి వాటిని వాస్తవ ప్రపంచంలో ఆచరణీయంగా మార్చడానికి సైన్స్ ల్యాబ్లు అవకాశాలను అందిస్తుందన్నారు ఒక విద్యార్థి మనస్సులో ఏదైనా ఆలోచన ఉంటే, వారు దానిని ప్రయోగశాలలో సరైన పద్ధతిలో అమలు చేయడానికి ప్రయత్నిస్థా రన్నారు.విద్యార్థులు తమ స్వంత అభ్యాసాన్ని నిర్దేశించుకోవడానికి సైన్స్ ల్యాబ్లు దోహధపడతాయని ప్రయోగాల నుండి



నేర్చుకునే సమాచారాన్ని భవిష్యత్ అధ్యయనాలు లేదా ప్రాజెక్టులలో ఉపయోగించ వచ్చున్నారు.3డి ప్రింటర్, టెలిస్కోప్,డ్రోన్, రోబోటిక్, కోడింగ్,రాకెట్,స్పెస్ సైన్స్ తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకుప్రత్యక్షంగాఅందించే వీలుగారెండు రూమ్లో ఏర్పాటు చేసినా ఈ సైన్స్ ల్యాబ్లలో సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ ల్యాబ్, టీచర్స్ కార్నర్ ల్యాబ్లు ఉన్నాయన్నారు.విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా నాలెడ్జినుమరింతపెంపొందించుకునే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అమెరికాఇండియా ఫౌండేషన్ తెలంగాణ ప్రతినిధి రమేష్,అట్లాస్ ప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాణి,ఏఎంఓ శ్రీనివాస్,ఎంఈఓ శంకర్రెడ్డిలు పాల్గొన్నారు అనంతరంపెంబర్తిలోజరుగుతున్న ఇందిరమ్మఇళ్లనిర్మాలను పరిశీలించి లబ్ధిదారులతో కలసి కలెక్టర్ మాట్లాడారు నిర్మాణం ఎప్పుడుప్రారంభించారని? ఇసుక, మొరం ఏమైన సమస్యలు ఉన్నాయా?అనిఅడిగి తెలుసు కుంటూ త్వరత్వరగా నిర్మాణం పూర్తితో ప్రభుత్వం నగదును అకౌంట్లోకి జమ చేస్తుందన్నారు

## ఘనంగా జెఎస్‌సి గణనాధుని వద్ద మహా అన్నదానం



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 3:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో యువజన జే ఎస్ సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రులొత్సవాలను పురస్కరించుకొని. బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు మహా అన్నదాన దాతలుగా చిట్టి పోలు భాస్కర్, మాజీ కౌన్సిలర్ కర్నాటి రవీందర్, కర్నాటి నరసింహ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో యువజన జేఏసీ నాయకులు గుండు మధు, భోగ కిరణ్, భోగ మధు, శ్రీ శ్రీ, గంజి రాజు, సబ్బని అశోక్, వేముల మహేందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు పంపిణి కాని ఏకరూప దుస్తులు



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 3:-** ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు లోని 211 అంగన్వాడీ టీచర్లకు నూతన ఏకరూప దుస్తులు వచ్చాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఏకరూప దుస్తులు కూడ మారుతున్నాయి. మొన్నటి వరకు మెరూన్ కలర్ మధ్యలో చుక్కలు డిజైన్ చీరెలు, బ్లౌజులు రాగా నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో చిలక పచ్చడి, ఎరుపు చేరేలు వాటికి మాచింగ్ జాకెట్లు వచ్చాయి. కొన్ని రోజుల క్రితం దుస్తులు వచ్చాయి. అర్బన్ ప్రాజెక్టు కార్యాలయంలో నిల్వ ఉన్నాయి. పంపిణికి నోచుకోలేదు. పంపిణి గురించి ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతను అడగగా ఆమె మాట్లాడుతూ త్వరలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్పంపిణి చేయాలని కోరామని సమయం ఇవ్వగానే పంపిణి చేస్తామని తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు



**సిరిసిల్ల సెప్టెంబర్ 3 నవభూమి బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు.అనంతరం సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఈవినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, జిల్లా పరిదిలో ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్పూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా జిల్లా పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్పీ తెలిపారు.అనంతరం పోలీస్ పోలీస్ కార్యాలయంలో గత ఏడూ రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను ఎస్పీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి మానేరు నదిలో నిమజ్జనం చేశారు ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు , ఆర్ఐలు, ఎస్.ఐ లు, కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పోను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలి

**పాపన్నపేట నవభూమి:** ఫోటో ఎక్స్పో ను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలని ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నర్సాగౌడ్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు... బుధవారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేటలో వన దుర్గ భవాని స్టూడియోలో స్థానిక ఎస్. ఐ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిటలాక్షప్ప, చేతుల మీదుగా హైదరాబాద్ ఫోటో ఎక్స్పో వాల్ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఫోటోగ్రాఫర్ నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి హైదరాబాదులో సెప్టెంబర్ 19, 20 ,21 తేదీలలో టెక్నాలజీకి సంబంధించిన ట్రైనింగ్తో పాటు అధునాతన టెక్నాలజీకి సంబంధించిన వివిధ కెమెరాలు పై డెమో ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ దేవిదాస్, మాజీ మండల కో ఆప్షన్ గౌస్, నాయకులు దుర్గేష్ ప్రవీణ్ తోపాటు ఫోటోగ్రాఫర్లు ఉమామహేశ్వర్ దాసరిశ్రీకాంత్. రాము తదితరులు పాల్గొన్నారు.



# ఒక బస్తా యూరియా కోసం గంటల గంటల కొద్ది క్యూలో రైతన్న



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 3:-** గంటల తరబడి క్యూలో ఉంటే దొరికేది ఎకరాకు బస్తా యూరియా అని వాపోతున్న రైతన్న. మిర్యాలగూడ పట్టణంలోని, మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, తడకమళ్ల ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రైతులు యూరియా కోసం గంటల కొద్ది క్యూలో నిల్చుని ఉండాల్సి వస్తుంది. ఎకరాకు రెండు%శ్రీ% విడతలుగా ఒకొక్క బస్తా వరి పైరుపై చల్లాల్సి ఉంటుందని ఆయా సహకార సంఘాలకు 400 బస్తాల చొప్పున ప్రభుత్వం కేటాయించింది. సంఘం సభ్యులకు 5బస్తాలు, సాధారణ రైతుకు 2 బస్తాలు ఇవ్వడం రైతుల్లో ఆందోళనకు దారి తీస్తుంది. సభ్యులు 5 బస్తాలు ఆటోలలో వేసుకుని పోతుంటే గంటలు క్యూలో ఉన్నవారికి యూరియా దక్కుతుందా అనే ఆందోళనలో ఉన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులోని మిర్యాలగూడ మండలంలోనే సుమారు 35,000ఎకరాలు వరి సాగవుతున్నది. మండలంలో ఉన్న 6 సంఘాలకు చాలి చాలని విధంగా యూరియా కేటాయిస్తుండటంతో చిన్న, సన్న కారు రైతులకే ఇబ్బందులేర్పడ్డాయి. బడా రైతులు సీజన్ రాక ముందే కాంప్లెక్స్ ఎరువులు, యూరియా కొని పెట్టుకున్నారు. చిన్న రైతులు వెనకబడ్డారు. దీంతో కాస్తా కొరత ఏర్పడింది. ఆయా సంఘాల వద్ద యూరియా విక్రయం జరుగుతుండటంతో భారీ క్యూ ఉండటంతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలో ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, ఎస్ఐ అమ్రీన్, ఏఎస్ఐ గొప్పమ్మలు, మండలంలో సీఐ పిఎన్డి ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్యలుఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపల్‌ని వెంటనే నియమించాలి




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:** లక్షట్ పేట మోడల్ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపల్ ని వెంటనే నియమించాలని పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు.కలాశాలలో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని, సరియైన బోధనలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత కామర్స్ లెక్చరర్ కి ప్రిన్సిపాల్ బాధ్యతలు అప్పజెప్పడం వల్ల సబ్జెక్టు బోధించడంలో వైఫల్యం చెందుతున్నారని అన్నారు.విద్యార్థులు ఇటు కాలేజీ లోపల జరిగే సమస్యలు కాలేజీ గ్రౌండ్లలో జరిగే సమస్యలు చెప్పుకున్నప్పటికీ ఇన్చార్జి, ప్రిన్సిపల్ పరిష్కరించడంలో వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందిని,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వెంటనే మోడల్ డిగ్రీ కళాశాలకి రెగ్యులర్ ప్రిన్సిపాల్ ని నియమించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా యస్.పి శ్రీనివాస్ రావు



**మెదక్ నవభూమి ప్రతినిధి:** ఫోటో గ్రాఫర్ల ఫోటో ఎక్స్పో పోస్టర్ ను మెదక్ జిల్లా ఎస్పి శ్రీనివాస రావు బుధవారం ఆవిష్కరించారు. ఈ నెల 19,20,21 తేదీలో హైదరాబాద్‌లో జరిగే ఫోటో ఎక్స్పో పండగను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కంచి ఆనంద్, ప్రధాన కార్యదర్శి బండ చంద్ర శేఖర్, కోశాధికారి కూచిన శ్రీధర్ లు జిల్లా లోని వివిధ మండలం లోని ఫోటో గ్రాఫర్లను కోరారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణంలోని మెదక్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో మెదక్ జిల్లా యస్. పి శ్రీనివాస్ రావు చేతుల మీదుగా ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఫోటో గ్రాఫర్స్ కు అడగగానే తగిన సమయం ఇచ్చిన జిల్లా యస్. పి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు నవ్య రామకృష్ణ, సలహా దారులు మంద రామకృష్ణ,లక్ష్మణ్, హరీష్, నరేష్, విగ్నేష్, బెట్టింగ్ రాజు, సంతోష్, సుదీర్, వరద రాజు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేస్తున్న వాత్సల్య ఫౌండేషన్ యువకులు



**సిరిసిల్ల సెప్టెంబర్ 3 నవభూమి బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా సివిల్ హాస్పిటల్‌లో ఓ పేషెంట్ కు అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం ఉండగా వారు వాత్సల్య ఫౌండేషన్ను సంప్రదిం చారని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని గణేష్ అనే యువకుడు చంద్రంపేట బ్లడ్ బ్యాంకులో ప్లేట్లెట్స్ డొనేట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రక్త దాతకు పేషెంట్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశరని తెలిపారు.

## ఉపాధిహామీ పథకం 4 కోట్ల 64 లక్షల పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిన ఆర్‌డిఓ ఉమాదేవి

**వీపనగండ్ల సెప్టెంబర్ 4 నవభూమి:** వీపనగండ్ల మండలం లోని 14 గ్రామ పంచాయతీల్లో 2024- 25 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన 4, 64 ,95,098 రూపాయల పనులపై 15వ సామాజిక తనిఖీలు నిర్వహించినట్లు డిఆర్డిఓ ఉమాదేవి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని చేపట్టారు గ్రామాలలో వారం రోజులపాటు తిరిగి సేకరించిన సమాచారాన్ని ప్రజావేదికలో సామాజికతానికి బృందం వారు వెల్లడించారు.మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు గాను రాత్రి 7 గంటల వరకు వీపనగండ్ల పుల్గర్ చర్ల, సంపత్రావుపల్లి బొల్లారం, కల్వరాల, నాగర్ల బంద తాండ, గ్రామాల లో జరిగిన సామాజిక తనిఖీల సమాచార నివేదికలు వెల్లడించారు.బినామీ పేర్లతో డబ్బులు డ్రా చేశారని మాస్టర్లలో పనులకు రాణి వారి పేర్లు పొందుపరిచారని చనిపోయిన వారు పనులు చేసినట్లు మాస్టర్ లలో పేర్లు పొందుపరిచారని జరిగిన పనికంటే ఎక్కువగా జరిగినట్లు రికార్డులు తయారుచేసి డబ్బులు డ్రా చేసినట్లు సామాజికటానికి బృందం ఎస్ఆర్పి గంగరాజు వెల్లడించారు అలాగే ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు, అంబురీర్ స్రీకిన్, సత్యనారాయణరెడ్డి, సోషల్ ఆడిట్ డిఆర్పి ఏపిఓ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.



# ఇన్ స్పైర్ నామినేషన్‌లు వెంటనే పూర్తి చేయాలి




**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్,డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగు తున్నటువంటి ఇన్స్పైర్ అవార్డు మానక్ కాంపిటేషన్ పై కాటారం,మహముత్తారం,పలిమెల, మలహోల్ రావు,మహాదేవపూర్ మండలాల లోని సైన్సు ఉపాధ్యాయులకు ఇన్స్పైర్ నామినేషన్ పై కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఇందులో జిల్లా సైన్స్ అధికారి బి.స్వామి మాట్లాడుతూ.. ఇన్స్పైర్ నామినేషన్ జూన్ 15 నుండి సెప్టెంబర్ 15 వరకు నామినేషన్ చేసు కునేందుకు అవకాశం ఇచ్చింది,కానీ జిల్లాలో ఇప్పటి వరకు నామినేషన్ చాలా తక్కువగా నమోదు అయ్యాయని అన్నారు.ఈ నెల 10 వ తేదీ లోపు ఇన్స్పైర్ కాంబినేషన్స్ అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఇన్స్పైర్ నామినేషన్స్ ను పూర్తి చేయాలని తెలిపారు. ఇందులో ప్రతి ప్రాథమికోన్నత,ఉన్నత, ఇంటర్మీడియట్ పాఠశాలల నుండి నామినేషన్ చేసుకోవాలని,ప్రతి స్కూల్ నుండి ఐదు నామినేషన్స్ అప్ లోడ్ చేయాలని తెలియజేసారు.నామినేషన్ కు విద్యార్థుల అకౌంట్లు,రైట్ అప్ లను సిద్ధం చేసుకొని నామినేషన్ పూర్తి చేయాలని తెలిపారు. నామినేషన్ చేసిన ఐడియాలు సెలెక్ట్ కాబడితే పదివేల రూపాయలు అవార్డు ఇవ్వ బడుతుందని, ఈ పదివేల రూపాయలు సైన్స్ ప్రాజెక్ట్ తయారు చేయడంలో మరియు రవాణా భత్యంగా ఉపయోగించు కోవాలని తెలిపారు.ప్రతి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సైన్స్ టీచర్లకు ఇన్స్పైర్ నామినేషన్ పూర్తి చేయించాలని సూచించారు. సకాలంలో ఇన్స్పైర్ నామినేషన్ పూర్తి చేసి జిల్లాను సైన్స్ కార్యక్రమాల అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని కోరాడు.ఈ కార్య క్రమంలో కాటారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం,మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, ఫిజికల్ సైన్స్ ఫోరం జనరల్ సెక్రెటరీ గండు రాజబాబు,బయో సైన్స్ ఫోరం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# క్రాంతి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ





**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 03:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాంతి నగర్ క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతిని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పెండ్లి శోభన్ బాబు, బండి హరీష్, కమ్మగాని సుధాకర్ సహకారంతో మహా అన్న ప్రసాద వితంతరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు బొద్దున సందీప్ మాట్లాడుతూ..అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు.అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని ఆయన అన్నారు. గత 45 సంవత్సరాల నుంచి క్రాంతి యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.కుంకుమ పూజలు కూడా ఘనంగా నిర్వహించ బడుతుందన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు నంగునూరు మహేష్,ప్రధాన కార్యదర్శి గజ్జి సంతోష్ కుమార్, కోశాధికారి బండి యాకన్న, సభ్యులు బండి కిరణ్,గజ్జెల్లి వెంకటేశ్వర్లు, బండి మధు, ఎండి.తాయారు,చిలివేరు గజేందర్,పెనుగొండ సోమేశ్వర్, కమ్మగాని శ్రవణ్ కుమార్,చిలుకమారి శ్రీధర్, అక్కిన పెల్లి ప్రవీణ్, ఎండి అజారుద్దీన్,అనుముల నరేష్ రావు, బెల్లి దిలీప్,సలేంద్ర శంకర్,చిట్యాల మధు, చిట్యాల సాయి, చిలకామారి శివ, బచ్చు శ్రీకాంత్,ముత్తోజు రాము, కత్తుల ఆంజనేయులు, వంగ అశోక్, గూళ్ల రమేష్, అనుముల సోమిరెడ్డి, కమ్మగాని ఉమా మహేష్, వీరమనేని రాజేశ్వరరావు, చిట్యాల యాకేష్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి దాతలను సత్కరించారు.

# నిరసనలు కేంద్ర ప్రభుత్వంపైన చేయాలి



**కల్వకుర్తి,సెప్టెంబర్,03, నవభూమి న్యూస్:-** బిజెపి ఇచ్చిన హామీలు అమలు చేయాలి, కేంద్రంలో అధికా రం కి వచ్చి 12 సంవత్సరాలు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యా రు, ప్రజలకు నిత్యం అవసరమయ్యే మౌలిక వసతులు ఏర్పాటు చేయలేక, కేవలం ఓట్ల సందర్భంగా హిందూ ముస్లింల సెంటిమెంటు రాజేస్తూ ఓట్లు అడుగుతారు.ప్రధాని మోడీ కిందిస్థాయి వర్గాలు అభివృద్ధి దిశలో వెళ్లే ఆలోచనలు ఎన్నడైనా చేశాడా,ప్రతి పేదవాడి బ్యాంకు ఖాతాలో 15 లక్షలు వేస్తానన్న మోడీ,విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొస్తానన్న మోడీ, 12 సంవత్సరాలుగా ఎందుకు తేలేదు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 20 నెలలు మాత్రమే అయింది,అప్పుడే ఏది ఇవ్వలేదు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయలేదు అంటున్నారు.బిజెపి నాయకులు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కళ్ళకు కనిపించడం లేదా, గతంలో 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకున్నా మాట్లాడని బిజెపి నాయకులు,నాడు మౌనంగా ఎందుకు కూర్చున్నారు, నేడు కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని చేస్తుంది, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,భూమిలేని రైతులకు సంవత్సరానికి 12000,ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం,మరెన్నో పథకాలు అమలు చేస్తున్నాము.స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కొరకు నిరసనలు చేపట్టిన బిజెపి, రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదు ప్రజలకు బిజెపి నాయకులు సమాధానం చెప్పాలి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు తన మనుగడ కోసమే బిజెపి చేస్తున్న నిరసనలు ప్రజలు పెద్దగా పట్టించుకోరు, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తెలంగాణలో మరో పార్టీకి అవకాశం రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి,చంద్రకాంత్ రెడ్డి,పుస్తకాల రాహుల్,గణేష్ పాల్గొన్నారు.

# అన్నదాతల ఆందోళన



**మరిపెడ, నవభూమి:** జిల్లాలోని రైతులు యూరియా కోసం సోమవారం భారీ ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అన్నదాతల ధర్నాతో మరిపెడ బంగ్లా అట్టుడికింది. పోలీసులు సైతం రైతుల ఇబ్బందులను గుర్తించి చేసేదేమీ లేక చేతులెత్తేశారు. నాలుగు గంటల ధర్నాతో ఇటు రైతులు అటు నిలిచిపోయిన బస్సుల్లోని ప్రయాణికులు నరకయాతన పడ్డారు. కిలోమీటర్ల కొద్ది జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. మరిపెడ బంగ్లాలో ఎక్కడ చూసినా రైతు లే కనిపించారు. భారీ ఎత్తున కర్షకులు కదిలొచ్చి ధర్నాలో పాల్గొన్నారు. ఒక దశలో అధికారులను సైతం చు ట్టుముట్టి కిక్కుమనకుండా చేశారు. కలెక్టర్ రావాలని దిక్కులు పిక్కటిల్లేలా గోల పెట్టారు. దీంతో ఉద్రిక్తత ప రిస్థితి చోటుచేసుకుంది. యూరియా సరఫరాలో స్థానిక అధికారుల వైఫల్యంపై మండిపడ్డారు. రోజుల తరబడి యూరియా కోసం అరిగోస పడుతున్నా గింత పట్టింపేలేదని గగ్గోలు పెట్టారు. గత రెండ్రోజులుగా వ్యవసాయ అధికారులు యూరియా ఇగ వస్తుంది.. అగ వస్తుందని నమ్మిస్తుండడంతో మరిపెడ పీఏసీఎసకు తెల్లవారుజాము నుంచే వివిధ గ్రామాల నుంచి రైతులు సద్దులు కట్టుకొని పెద్ద ఎత్తున చేరుకున్నారు. తొమ్మిది అయ్యాక ఈ రోజు యూరియా రావట్లేదని.. లారీలు రేపు వస్తాయని.. రేపే యూరియా పంపిణీ జరుగుతుందని అధికారులు తెలుపడంతో రైతులకు కోపం కట్టలు తెంచుకుంది. కళ్లెర్ర చేసుకొని ఊగిపోయారు. మరిపెడబంగ్లాలోని సెంట్రల్ పెట్రోల్ బంకు దగ్గరికి రైతులందరు చేరుకొని 365-563 నేషనల్ హైవేపై భారీ ధర్నాకు దిగారు. యూరియా వేస్తేనే పంట ఎదుగుతుందని ఆందోళనకు గురవుతున్న రైతన్నలు ఓ వైపు ఆగమవుతూ ఎంతకైనా తెగించడానికి సిద్ధపడిపోయారు. ఉదయం 10గంటలకు మొదలైన ఆందోళన మధ్యాహ్నం 2గంటల వరకు చేపట్టారు. రైతుల ధర్నాతో ఎన్‌హెచ్‌ఏపై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు చేరుకొని రైతులను బుజ్జగించారు. ససేమీరా అంటూ యూరియా ఇస్తేనే ఇక్కడినుంచి కదులుతామని భీష్మించి ధర్నాకు దిగారు. మరిపెడ సీఐ రాజ్‌కుమార్, ఎస్సై సతీశ్‌గౌడ్, ఏడీఏ విజయ్‌చంద్ర, ఏవో వీరాసింగ్ రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా కోపం చల్లారలేదు. మహిళలు అధికారులను చుట్టుముట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారులు సైతం మౌనంగా ఉండి పోయారు. చివరి ప్రయత్నంగా ఏడీఏ విజయ్‌చందర్, ఏవో వీరాసింగ్, సీఐ, ఎస్సైలు రైతులను బతిమలాడి రేపు 8వేల యూరియా బస్తాలను తెప్పించి ఊరూరా కౌంటర్లను ఏర్పాటు చేసి సరఫరా చేస్తామని నమ్మకమైన హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నా విరమించారు.కురవిలో రైతుల రాస్తారోకో కురవిలో యూరియా కోసం రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కురవి సొసైటీకి సోమవారం యూరియా వస్తుందని అధికారులు తెలపడంతో ఉదయాన్నే రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తీరా యూరియా రావడం లేదని తెలిసి ఆగ్రహించిన రైతులు ఆందోళనకు దిగారు. ఏకంగా జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోవడంతో కురవి ఎస్సై సతీష్ రైతులతో మాట్లాడి రాస్తారోకో విరమింప చేశారు.భారీగా వచ్చిన రైతులు డోర్నకల్ పీఏసీఎసకు యూరియా వచ్చిందన్న సమాచారంతో రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చాలాసేపు యూరియా కోసం నిరీక్షించిన రైతులకు సంబంధిత సొసైటీ అధికారులు యూరియా ఇప్పుడు పంపిణీ చేయడం లేదని, మంగళవారం రోజు పంపిణీ చేస్తామని చెప్పడంతో అధికారులు, సిబ్బందితో వాగ్వావాదంకు దిగారు. విషయం తెలుసుకున్న ఎస్సై వంశీధర్ సిబ్బందితో సొసైటీ వద్దకు చేరుకుని రైతులకు నచ్చజెప్పి శాంతింపచేశారు.

## రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ



**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామంలో రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఎనిమిదవ రోజున గణపతి మండపం వద్ద అర్చకుడు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఆధ్వర్యం లో భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు,అర్చనలు, కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి 108 రకాల వంటకాలతో నైవేద్యం సమర్పించారు.తదుపరి పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ చేసారు.సుమారుగా రెండు వేల మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్య క్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

### కాటారం సబ్ డివిజన్ సైన్స్ ఉపాధ్యాయుల ర్యాలీ



**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని అంశం పైన ర్యాలీ తీశారు.ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలు చేస్తూ రహదారుల వెంట ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి,కాటారం మండల విద్యాధికారి శ్రీదేవి,జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం జనరల్ సెక్రెటరీ గండు రాజబాబు,జిల్లా బయోలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు మడక మధు,రాజు నాయక్,వెంకటేశ్వర్లు, పద్మజ,మంజుల,ఉపాద్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాటారంలో పర్యటించనున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి



**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో తేదీ.04/09/2025 గురువారం రోజున ఉదయం 10:30 గంటలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు పర్యటించడం జరుగుతుందని,కావున కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని శ్రీను బాబు పర్యటనను విజయవంతం చేయాలని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరాడు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య

**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 03:** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో..జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎస్.సి కాలనీకి చెందిన గాదెపాక చిన యాకయ్య అనారోగ్యంతో మృతి చెందగా,బాధిత కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య మంగళవారం పాలకుర్తి లోని మృతుడి ఇంటికి వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతుడి భార్య మరియమ్మ , కుమారులు అభిషేక్, పుష్పక్, సోదరులు కృష్ణ యాకయ్య, మహేందర్, ఇతర కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్,భాస్కర్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధి దారులకు దళిత బంధు పథకం తక్షణమే అమలు చేయాలి

**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో బుధవారం రోజున దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి దళిత కుటుంబాలకు దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ప్రజా సంఘాలు,దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు లేదా అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలని,ఎంపికైన దళిత బంధు లబ్ధి దారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని,బీసీ బంధు నిరంతరం కొనసాగించాలని,నిధులు పెంచుతూ అమలు చేయాలని,దళితులలో చదువుకున్న మహిళా సోదరీమణులకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,దివ్యాంగులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

లేకుంటే ప్రజా సంఘాలు,దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు ధర్మ యుద్ధం సభ్యులు,దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మైనారిటీ కళాశాలలో అధ్యాపక ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా మైనార్టీసంక్షేమశాఖ ఇన్చార్జి అధికారి విక్రమ్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధిసెప్టెంబర్(03** జిల్లాలోని శామీర్ పేటలో మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర కళాశాల నందు ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన ఫిజికల్ సైన్స్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగ నియామకానికిఅర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి విక్రమ్ కుమార్ తెలిపారు. ఫిజికల్ సైన్స్లో 50 శాతం మార్కులతో పీజీపూర్తి చేసి బిఎడ్అర్హతకలిగి44సంవత్సరాల లోపుఉండాలని,బోధనలోమూడు సంవత్సరముల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తులు సమర్పించాలన్నారు ఈనెల 6వ తేదీ సాయంత్రం 4:30 గంటలలోపు కలెక్టరేట్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ ఎఫ్- 25లో గల మైనార్టీ సంక్షేమ శాఖకార్యాలయంలో దరఖాస్తులు అందచేయాలన్నారు.

# ఓపెన్ పది, ఇంటర్ ప్రవేశాలకు 7వరకూ గడువు పొడిగింపు

## జిల్లా విద్యాశాఖ అధికారి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

**జనగామ నవభూమి ప్రతినిధి:** చదువు మధ్యలో మానివేసిన వారికి తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠంఆధ్వర్యంలో ఓపెన్ పదవ తరగతితో పాటు ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చక్కని అవకాశం కల్పిస్తున్నదని ఈనెల 7వరకుప్రవేశాలనుపొడగించినట్లు జిల్లావిద్యాశాఖ ఇన్చార్జి అధికారి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ,2025 26 విద్యా సంవత్సరానికి పదవతరగతి ఇంటర్మీడియట్లలో ప్రవేశాలకు ఈనెల7వతేది వరకూ గడువుపొడిగించినట్లుఈయొక్క అవకాశాన్ని సద్వినియోగ పరచు కోవాలన్నారు. అంతేగాక ఎలాంటి అపరాధరుసుము లేకుండాఈనెల 7వరకు 10వ తరగతికి 100/- రూపాయలు, ఇంటర్మీడియట్కు 200రూ.లు. అపరాధరుసుముతో ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. జిల్లాలోని అర్హులైన వారందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ పూర్తి వివరాలకు యం. శంకర్రావు, ఉల్లాస్,టి.ఓ.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ సెల్ నెంబర్ 8919606868ను సంప్రదించా లన్నారు.

# తీజ్ పండుగ ముగింపు ఉత్సవాల్లో పాల్గోన్న ఎర్రబెల్లి

## బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 03:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో,నియోజకవర్గ స్థాయి తీజ్ పండుగ ముగింపు ఉత్సవాలు ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ..బంజారా,లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది'తీజ్ పండుగ. ఈ మోసపూరిత కాంగ్రెస్ మన లంబాడీ బిడ్డల హక్కులను కాలరాసే కుట్ర పన్నుతుంది దాని పట్ల మనం జాగ్రత్తగా ఉండాలి. లంబాడీ లను గుర్తించింది కెసిఆర్ తండాలను గ్రామ పంచాయతీ లు చేసింది కెసిఆర్. రాజధానిలో లంబాడీ బిడ్డలకోసం భూమి కేటాయించింది కెసిఆర్ గారు సేవాలాల్ భవన్ కట్టించి కెసిఆర్. పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని తండాలు, గ్రామ పంచాయితీల నుండి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,గిరిజన,బంజారా ముఖ్య నాయకులు,మహిళలు,యువజన నాయకులు ,యువతులు భారీ సంఖ్యలో తీజ్ ముగింపు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# డాక్టర్ వైట్ల లక్ష్మీపతి భౌతిక దేహానికి నివాళ్ళర్పించిన వీఆర్ ఫౌండేషన్ చైర్మన్

## వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మోలుగూరి యాకయ్య గౌడ్

**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 03:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ వైట్ల లక్ష్మీపతి మృతి చెందగా,విషయం తెలుసుకున్న వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మోలుగూరి యాకయ్య గౌడ్ మృతుని భౌతిక దేహానికి పూలమాల వేసి,శ్రద్ధాంజలి ఘటించి,బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యకాంత రావు,మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య,తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్,సేవ దల్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ల ఆదినారాయణ,ఐలేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డికి పేదల ఉసురు తగులుతుంది-తల్లోజు ఆచారి

**కల్వకుర్తి,సెప్టెంబర్ 3,నవభూమిన్యూస్ కల్వకుర్తి:-** ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలని వృద్ధులను,వితంతులను, వికలాంగులను, మహిళలను, నిలువునా మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేదల ఉసురు తగులుతుందని తల్లోజు ఆచారి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణం ఎమ్మార్వో ఆఫీస్ ముందు కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులుగన్నోజు బాబీదేవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఒకరోజు నిరాహార దీక్షచేశారు. నిరాహార దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినతల్లోజు ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత 6 గ్యారంటీల హామీలతో గద్దెనెక్కి ఇవాళ తెలంగాణ ప్రజలను హరిగోశలు పెడుతుంది. మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హామీలను గద్దె దిగక ముందే గద్దె మీద ఎక్కిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మెడలు వంచి ఆరు గ్యారంటీలు అమలు పరిచేలా ఉద్యమిస్తానని తెలియజేశారు. అందులో భాగంగానే మొదటి దశలో ర్యాలీలు నిర్వహించామని రెండవ



దశలోకల్వకుర్తి తాలూకాలోని 160 గ్రామపంచాయతీలు రెండు మున్సిపాలిటీలలో బిజెపి కార్యకర్తలతో నిరాహార దీక్ష కార్యక్రమం చేస్తున్నామని,మూడవ దశలో రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డి పల్లిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ,జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద, సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్,నరెడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర్ల రవిగౌడ్,గుండోజు గంగాధర్, సంపతి అభిలాష్ రెడ్డి, ధన్నోజు నరేష్ చారి,పానుగంటి శివకుమార్, సంపతి శేఖర్ రెడ్డి,కాళిదాసు రాగిపాణి పట్టణ ఉపాధ్యక్షులు ఎరుకలి అభిగౌడ్, కొల్లూరు శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు,నాప శివ,పెద్దారి పర్వతాలు,కార్యదర్శి కిరణ్ కుమార్ యాదవ్,పట్టణ కోశాధికారి లక్ష్మీనరసింహ,వాకిటి శ్రీకాంత్,తోడేటి అరవింద్ రెడ్డి,సాయి,మాకం శ్రీనివాసులు, శ్రీకాంత్,అఖిల్ చారి,మహేష్,పలువురు వృద్ధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదారం నుండి రాచాలపల్లి వరకు

# రోడ్డు వేస్తారా? దిగిపోతారా?

**కల్వకుర్తి,ఊర్కొండ,సెప్టెంబర్ 3,నవభూమిన్యూస్ ప్రతినిధి:-** ఊర్కొండ మండలంలోని బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మాదారం నుండి ఊరుకొండ వరకు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి పాదయాత్ర చేయడం జరిగింది. అదేవిధంగా మాదారం నుండి రాచాలపల్లి వరకు రోడ్డు నిర్మాణం కొరకై ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ పాదయాత్రకు మద్దతుగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రోడ్డు వేయలేని దుస్థితికి దిగజారిపోయిందని అన్నారు. పేరుకు మాత్రమే ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వమని మోసపూరితమైన హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఎక్కడి ఏసినా గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. వృద్ధాప్య పింఛను, రైతు బంధు, రుణమాఫీ, మహిళ 2500 , తులం బంగారు, సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన రేవంత్ సర్కార్ ను స్థానిక ఎన్నికల్లో ప్రజలు భూస్థాపితం చేస్తారన్నారు. రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో 66 మోసాలు చేసిందని అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేయడంలో రేవంత్ సర్కార్ కు అలవాటుగా మారిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో ఆటలాడుతుందని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ప్రతి గ్రామానికి వైన్ షాపు పెట్టి గ్రామ ప్రజలను తాగుబోతులను చేయాలనేదే తన ముఖ్య ఉద్దేశమని,ఇప్పుడు మనం చేతగాని ప్రభుత్వాన్ని చూస్తున్నామని అన్నారు. నరేంద్ర మోడీ అన్ని





రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ రాష్ట్రానికి యూరియా అందిస్తున్నారని ఈ కాంగ్రెస్ నాయకులు యూరియాని పక్కదారి పట్టించి రైతులకు చేరకుండా దళారులకు అమ్ముకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు అవుతున్న స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాలు అపరిశుభ్రంగా తయారయ్యావని చేతగాని ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అతడి ద్వారానే సెటిల్మెంట్లు చేసిన సంతోష్


**హైదరాబాద్, నవభూమి :** బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు. మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని



ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉందేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్మెంట్లు చేసేవారన్నారు. ఇక సందీప్ రావును కేసులో ఎందుకు చేర్చ లేదంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. పార్టీలోకి వెళ్ళాలా? వద్దా? అని కవిత ఊగిసలాడుతున్నారని అనిపిస్తుందంటూ అభిప్రాయపడ్డారు. ఆ ఎమ్మెల్సీలపై పార్టీలో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదంటూ కవితపై ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. అలాగే నగర శివార్లలోని ల్యాండ్ కన్వర్షన్ చేసిన భూములు విషయం సైతం చెప్పాల్సిందన్నారు. కాళేశ్వరం విచారణపై రెండేళ్ళ సమయం వృథా చేసిందంటూ రేవంత్ రెడ్డిప్రభుత్వంపై మండిపడ్డారు. సంతోష్ రావు ఈ స్థాయిలో ఆస్థులు ఎలా సంపాదించారో కూడా విచారణ జరిపించాలన్నారు. అయితే తాను ఎవరి దయా దాక్షిణ్యాల వల్ల మెదక్ ఎంపీగా గెలవలేదని స్పష్టం చేశారు. ఇది నూటికి నూరు శాతం కరెక్ట్ అని ఆయన పేర్కొన్నారు.

# యూనివర్సిటీ ఏర్పాటుకు త్వరలో నోటిఫికేషన

**హుజూర్నగర్ నవభూమి :** వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు కోసం హుజూర్నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెర్వు, పాలకవీడు, హుజూర్నగర్ మండలాల్లో భూ పరిశీలన చేశారు. హైదరాబాద్లోని వ్యవసాయ యూనివర్సిటీ అధికారులు, వీసీ, ఇతర ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు పలు మం డలాల్లోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. అయితే హుజూర్నగర్ పరిధిలోని మగ్దుమ్నగర్, యర్రగట్టు ప్రాంతాల్లోని సర్వే నెం బరు 1,041లోని ప్రభుత్వ భూమిని యూనివర్సిటీ ఏర్పాటుకు ఖరారుచేసినట్లు తెలిసింది. ఇందుకోసం సుమారు 230 ఎకరాల భూమిని సేకరించనున్నారు. ఇప్పటికే 70 శాతం భూసర్వే పూర్తిచేశారు. మిగిలిన భూములను కూడా త్వరలో సర్వే చేయనున్నారు. మొత్తం 273 ఎకరాల ప్రభుత్వ భూమిలో 40ఎకరాల్లో మగ్దుమ్నగర్ గ్రామం విస్తరించిచి ఉంది. మిగిలిన 230 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యూనివర్సిటీ, కళాశాల నిర్మాణానికి వినియోగించనున్నారు. మూడు దశాబ్దాలుగా సాగులో...యూనివర్సిటీ ఏర్పాటుచేసే ప్రభుత్వ భూమిలో 260 మంది రైతు లు సాగు చేస్తున్నారు. ఈ భూములకు సంబంధించి మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలు సన్న, చిన్నకారు రైతులకు పట్టాలు పంపిణీ చేశా యి. మూడు నెలలుగా ఆయా రైతుల వివరాలను అధికారులు సేకరించారు. 2



నెలలుగా ఆ ప్రాంత రైతులతో అధికారులు చర్చలు జరిపారు. మొదటిసారి ప్రజాభవన టౌనహాల్లో నిర్వహించిన చర్చలకు 50మంది రైతులు హాజరై యూనివర్సిటీ ఏర్పాటులో భాగంగా భూసేకరణను స్వాగతించారు. దీంతో రైతులను అన్నివిధాలా ఆదుకుంటామ ని, న్యాయం చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం భూ సేకరణ అధికారి ఐదుగురు ప్రతినిధుల బృందంతో సర్వే చేపట్టారు. 10 రోజుల పాటు సర్వే చేయగా చివరి దశలో కొందరు రైతులు సర్వేను అడ్డుకున్నారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేశారు. ఆ తర్వాత జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట కూడా ఆందోళన చే పట్టారు. ఆయా ఆందోళనల్లో రాజకీయ నా యకులు ఉండటంతో యూనివర్సిటీ ఏ ర్పాటుపై అనుమానాలు. తలెత్తాయి. హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో వ్యవసాయ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకం కానుంది. సుమారు రూ.1000 కోట్లతో యూనివర్సిటీ, కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. యూనివర్సిటీ ఏర్పాటుతో ఈ ప్రాంతానికి కొత్త వరివంగడాలు రైతులకు అందుబాటులోకి రావడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు ఈ ప్రాంతానికి వచ్చే అవకాశం ఉండటంతో రైతులకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉన్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

ఈ ఏడాది మార్చి 30ఉగాది రోజున హుజూర్నగర్కు వచ్చిన సీఎం రేవంతరెడ్డి మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి అభ్యర్థన మేరకు వ్యవసాయ.. యూనివర్సిటీ, కళాశాలను మంజూరు చేశారు. ఈ నెల మొదటి వారంలోనే యూనివర్సిటీ ఏర్పాటుపై నోటిఫికేషన వచ్చే అవకాశాలున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.

# క్రీడల పాఠశాలలో ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్



**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** ములుగు జిల్లా లోని ఏటూరునాగారం గిరిజన గురుకుల పాఠశాలలో రీజనల్ కో ఆర్డినేటర్ హరిసింగ్ ఆదేశాల మేరకు ఐదవ తరగతి లో ప్రవేశాల కొరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి తక్షణ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిసిఓ మరియు కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రధానోపాధ్యాయుడు ఎచ్.రాజేందర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8 మరియు 9 తేదీలలో ఏటూరునాగారం లోని క్రీడల బాలుర పాఠశాలలో ఆధార్ కార్డు,కులం, ఆదాయం,స్టడీ సర్టిఫికెట్స్ తో స్పాట్ కౌన్సిలింగ్ కు ఉదయం 8 గంటల నుండి హాజరుకావాలని కోరాడు. ఇట్టి అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీట్ల రోస్టర్ విధానం ఎస్టీ 58,ఎస్సీ 5,బీసీ 5, ఓసి 5,మైనార్టీ 5,గురుకుల ఉద్యోగులకు ఒకటి, స్పోర్ట్స్ కోటా ఒకటి చొప్పున మొత్తం 80 సీట్లు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. ఫోన్ నెంబర్ లు 9441619409,9449448157,8096484759, 9866850347.లలో సంప్రదించ గలరని పేర్కొన్నాడు.

# లక్ష్మీపతి భౌతిక దేహానికి నివాళులు అర్పించిన రాపాక

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 03:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోప్రముఖ వైద్యులుగా ఎంతో మందికి సేవలు అందించిన డాక్టర్ వైట్లా లక్ష్మీపతి బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ,బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ..డాక్టర్ వైట్లా లక్ష్మీపతి సంఘ సంస్కర్తగా, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా సుదీర్ఘకాలం సేవలు అందించి తుది శ్వాస ఉన్నంతవరకు గుడి బడి ని కాపాడుకోవాలని, ఈ రెండు బాగుంటేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని ప్రగాఢంగా విశ్వసించి ఎంతో కృషిచేసి, నిస్వార్థంతో గూడూరు గ్రామంలో ప్రముఖ వైద్యులుగా ఎంతో మందికి సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లి దేవేందర్,గుగ్గిల్ల ఆదినారాయణ, మాచర్ల పుల్లయ్య, పాలకుర్తి తాజా మాజీ సర్పంచ్ విరమనేని యాకాంతరావు, అడ్డురి రవీందర్ రావు, గుగులోతు కిషన్ నాయక్, బీసి సెల్ అధ్యక్షులు ఐలేస్ యాదవ్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్,ఎండీ సలీం, ఎండి మదర్, ములుగురు యాకయ్య, పత్తూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం సరఫరా సాఫీగా జరగాలి



**జనగామ నవభూమి ప్రతినిధి:** సన్నబియ్యం రేషన్ దారులకు సరఫరా సాఫీగా జరగాలని అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. జనగామలోని రేషన్ షాప్నంబర్18 డీలర్ దాసి సరూప, షాప్నంబర్7డీలర్ఆకులబాలనీల రేషన్షాపులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా . బియ్యం సరఫరా విషయాలను బియ్యం క్వాలిటీ గురించి కలెక్టర్ తెలుసుకొన్నారు. కొత్తగా వచ్చిన రేషన్ కార్డుదారులు సన్న బియ్యం పొందాలని తెలియజేసారు జిల్లాలోని రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా సమయపాలన పాటిస్తూ రేషన్షాపులు సకాలంలో తెరిచి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డిటిసి ఎస్ఈ శ్రీనివాస్లు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టండి

## అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

**జనగామ నవభూమి ప్రతినిధి :** వినాయక నిమజ్జన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టిండని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించారు. బుధవారంనెల్లుట్లగ్రామపరిధిలోని చెరువు వద్ద ఏర్పాటు చేస్తున్న వినాయక నిమజ్జనం ఏర్పాట్ల నిర్వహణ పనులను అధనపు కలెక్టర్ పరిశీలించారు.

ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని, త్వరిత గతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులనుఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట జనగామ రెవెన్యూ డివిషనల్ అధికారి గోపిరామ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్రెడ్డి, జనగాం తహసీల్దార్ హుస్సేన్,ఇంజనీరింగ్ అధికారులు. తదితరులు పాల్గొన్నారు.




# నానో యూరియాతో పంటలకు ప్రయోజనం



**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫెర్టిలైజర్ షాప్ లో బుధవారం రోజున జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహాదేవపూర్ వ్యవసాయ సహాయసంచాలకులు శ్రీ పాల్ లు రైతులకు నానో యూరియా వాడడం వలన ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు.అదే విధంగా పలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించి,రైతులకు నానో యూరియా వాడడం వలన ప్రయోజనాల గురించి క్లుప్తంగా తెలియజేసారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ..ఇఫ్కో సంస్థ నానో యూరియా ను తయారు చేసి రైతులకు అందుబాటులో ఉంచు తుందని అన్నాడు. రైతులకు నానో యూరియా, నానో డీఏపీ పంట దిగుబడి పెంచడంతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తాయని అన్నారు. అంతే కాకుండా రైతులకి ఖర్చు తగ్గడంతో పాటు పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని తెలియ జేసారు.కావున రైతులు అందరూ పర్యావరణ క్షేమం కోసం,వారి ఆర్థిక ఉన్నతికి నానో యూరియా,డీఏపీ వాడాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు,మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీ పాల్,కాటారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రాజన్న,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎడ్ల సతీష్, పిఏసిఎస్ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 5న జీపీఓలకు నియామక పత్రాలు జారీ





**జనగామ నవభూమి ప్రతినిధి** :గ్రామ పరిపాలన అధికారులు గా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవ డానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు.బుధవారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనగామకలెక్టరేట్లోని విసి హాల్ నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు.ఈసందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ,భూభారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈనెల5నహైటెక్స్లోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్ల డించారు.ఈకార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలన్నారు .వారిని హైదరాబాద్కు తరలించ డానికి అన్నిఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.ఆయా జిల్లాలనుంచి ప్రత్యేకబస్సులోవారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు.వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలనిఆదేశించారు.జిల్లాకు సంబందించిన117 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసుకో నున్నారని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ఆదేశించారు

## గణపతి మండపం వద్ద 24 గంటల భజన సంకీర్తనలు



**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామంలో గల జక్కు నర్సింహులు కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద బుధవారం రోజున గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి అభిషేకాలు,అర్చనలు,కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు.వినాయక నవరాత్రుల్లో బాగంగా ఎనిమిదవ రోజు బుధవారం రోజున మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 24 గంటల భజన సంకీర్తనలు (ఏఖాహం) భజన బృందం వారిచే అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ భజన సంకీర్తనలో బాగంగా శ్రీ శ్రీనివాసా ధార్మిక భజన బృందం సభ్యులు పాల్గొని భక్తి శ్రద్ధలతో వినాయకుని భజన సంకీర్తనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ స్టీరింగ్ ఫెయిల్.. తప్పిన పెను ప్రమాదం



**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రం లోని ఓ ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బస్ స్టీరింగ్ ఫెయిల్ అయి బస్ ఒక్క సారిగా అదుపు తప్పి రోడ్ ప్రక్కకు దూసుకెళ్లింది. వివరాల్లోకి వెళితే బుధవారం రోజున ఉదయం గారెపల్లి నుండి దంతలపల్లి గ్రామానికి స్కూల్ పిల్లలను వెక్కించుక రావడానికి వెళ్లిన బస్ విద్యార్థులను వెక్కించుకుని తిరుగు ప్రయాణంలో ఒక్కసారిగా స్టీరింగ్ ఫెయిల్ కావడంతో బస్ రోడ్ ప్రక్కకు దూసుకెళ్లింది.ప్రమాదం జరిగినప్పుడు బస్ లో సుమారుగా 20 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా తృటిలో ప్రాణాపాయం తప్పుగా విద్యార్థులు,తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారూ.తృటిలో పెను ప్రమాదం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## వైద్య ఖర్చుల నిమిత్తంఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం





**కల్వకుర్తి, సెప్టెంబర్3, నవ భూమిన్యూస్:**–కల్వకుర్తి నియోజకవర్గం, తలకొండపల్లి మండలం, తలకొండపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ళ శివప్రసాద్ విషం (పాయిజన్) తాగి కల్వకుర్తి పట్టణ సమీపంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు అన్న విషయం వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకొని, వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ఉప్పల వెంకటేష్ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10,000/- పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ అనుచరుడు అజిలాపూర్ రమేష్ గౌడ్ ద్వారా అందించడం జరిగింది.

## రామగిరి మండలం సింగరేణి ఆర్ జి-3 డివిజన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల గీత కార్మికుల కష్టాలు



**రామగిరి, సెప్టెంబర్ 03 (నవభూమి న్యూస్):** రామగిరి మండలం లద్నాపూర్ ఎల్లమ్మ గుడి నిండిన నీళ్లు సింగరేణి ఆర్ జి-3 డివిజన్ సింగరేణి అధికారుల నిర్లక్ష్యం అన్ని తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి తోట చంద్రయ్య, మాజీ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ బర్ల శ్రీనివాస్ వారు మాట్లాడుతూ సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎస్సారెస్పీ కాల్వ ద్వారా వచ్చే నీరు గత వందల సంవత్సరాల నుండి కాలువల ద్వారా బొక్కల వాగులో కలిసేది సింగరేణి వాళ్లు నీటిని వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం ద్వారా నీరు వెళ్లకుండా చుట్టుపక్కల గ్రామాల సంబంధించి నీరు ఎస్సారెస్పీ కెనాల్ కాలువ ద్వారా వచ్చిన నీరు లద్నాపూర్ గ్రామ రైతుల పంట పొలాల్లో నీరు గ్రామానికి సరఫరా చేసే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లో గ్రామంలో ఉన్న పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో నీరు రావడం వల్ల ఆలయాల్లో నిరు ప్రవేశించి మునిగిపోయే స్థితిలో ఉంది నీరు వెళ్లకుండా ఉండటంవల్ల గ్రామములో ఇండ్లలోకి నీరు రావడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు గ్రామానికి సరఫరా చేసే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లోకి మురుగునీరు ప్రవేశం చేయడం స్మశాన వాటిక మునిగిపోవడం గ్రామంలోకి మురుగునీరు రావడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఈ మురుగు నీరు వల్ల ప్రజలు అన్ని రకాల ఇబ్బంది పడుతున్నారు తాగునీరు ఉపయోగించే పరిస్థితిలో లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా సింగరేణి అధికారులు నిరు వెళ్లే విధంగా కాలువ తీసి గ్రామంలో నీరు ఆగకుండా సమస్య పరిష్కరించాలని లేనియెడల గ్రామస్తులందరూ జీఎం ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం పాఠశాల మెగా ప్లాంటేషన్ ‘ఏక్ పేడ్ మాకే నామ్’



**నేరేడుచర్ల సెప్టెంబర్ 03 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం"వనమహోత్సవం" పాఠశాల మెగా ప్లాంటేషన్ “ఏక్ పేడ్ మాకే నామ్”అంటూ పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో సిజిఆర్ సూర్యాపేటవారి సహకారంతో “తల్లి పేరున ఒక చెట్టు” లో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాత మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణహితము, మానవాళి మనుగడకై ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలన్నారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రకృతిపరిరక్షణ,పర్యావరణంపట్ల సదవగాహన తల్లిదండ్రులఎడల ఆదరణ పెంపొందించేందుకు పాఠశాలనందు పాఠశాల ఎకో క్లబ్ ఏర్పాటుచేసి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు కార్యక్రమంలో సిజిఆర్ ప్రతినిధులు కత్తి కోటయ్య ఉపాధ్యాయులు ఎం సైదులు రషీద్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహారావు మాధవి అశ్రున్, ఎన్ వి, వెంకట్ రెడ్డి భానుమతి బికోజి బాలు ఎం యాదగిరి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు

## భద్రాద్రి కొత్తగూడెంకు ప్రమాద హెచ్చరిక జారీ..

**భద్రాద్రి కొత్తగూడెం నవభూమి :** తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వర్షాలకు వాగులు, నదులు పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు గోదావరి, మూసి నదులు ఉగ్రరూపం దాల్చాయి. నదులకు ఇంకా వరద ప్రవాహం తీవ్రంగా కొనసాగుతోంది. కాగా, రాష్ట్రానికి ఇంకా వర్ష సూచన ఉండటంతో.. పలు జిల్లాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అటవీ ప్రాంతాల ప్రజలు కాలువలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అధికారులు రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. భద్రాచలం వద్ద గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా పెరుగుతున్న కారణంగా రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అయితే.. 43 అడుగుల నీటిమట్టం వద్ద మొదటి హెచ్చరిక జారీ చేయగా.. ఇప్పుడు నీటిమట్టం 48 అడుగులకు చేరుకోవడంతో రెండవ హెచ్చరిక ప్రకటించారు. దీంతో జిల్లా యంత్రాంగం అలర్ట్ అయ్యింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.



## గణనాధుల అన్నదాన పూజ కార్యక్రమంలో పాల్గొన్న బృంగి



**కల్వకుర్తి,సెప్టెంబర్ 3,నవభూమిన్యూస్:**–కల్వకుర్తి పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద ఏర్పాటుచేసినఅన్నదాన కార్యక్రమంలో,పూజలో పాల్గొని పూజలు చేసిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు పుస్తకాల రాహుల్ నాని యాదవ్ పడకంటి వెంకటేష్ దున్న సురేష్ శ్రీశైలం మహేష్ పరశురాం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యువబలగం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ



**రామగిరి, సెప్టెంబర్ 03 (నవభూమి న్యూస్):** ఎఎల్ పి లో జనరల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దుంపేటి ఆంజనేయులు, మమత కుమారుడు సూరజ్ కృష్ణ , కుమార్తె శాన్వీ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని శివరామ్ నగర్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి ఒక నెలకు సరిపడ నిత్యవసర సరుకులు బుధవారం ఆంజనేయులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయం ,సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న సహాయం కూడా ఒక కుటుంబానికి పెద్ద ఆశీర్వాదం అవుతుంది అని తెలిపారు.ఉద్యోగ బాధ్యతను నిర్వహిస్తూనే పేదవారి కోసం కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు,లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, అల్లంకి చంద్రమౌళి,కొట్టే రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి

**లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ**



**రామగిరి, సెప్టెంబర్ 03 (నవభూమి న్యూస్):**గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కల్వచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పలు గణపతి మండపాలను లయన్స్ క్లబ్ డైరెక్టర్ ,మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి తో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు భక్తుల కోసం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.క్లబ్ డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహాదానం. భక్తులకు సేవ చేయడం గణనీయమైన పుణ్యకార్యం. లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుంటుంది అని తెలిపారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఆనందభరిత వాతావరణాన్ని కలిగిస్తాయి. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక భక్తులు, దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత ఎంసెట్ నీట్, జేఈఈ మెటీరియల్ పంపిణి

**నేరేడుచర్ల సెప్టెంబర్ 03 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల నేరేడుచర్లలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ గౌరవనీయులు శ్రీ వెంకటరమణ సార్ ఆధ్వర్యంలో కళాశాలలో చదువుతున్న ఎంపీసీ బైపీసీ విద్యార్థిని విద్యార్థులందరికీ 40 నుంచి 45 మంది విద్యార్థులకు ఉచితంగా రాబోయే కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ స్థాయిని చేరుకునే దిశలో విద్యార్థులు ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులు అవ్వాలని పెద్ద మనసుతో ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు కే. ప్రణతి మేడం కేఎల్ నరసింహారావు గారు నరేందర్ సార్ అంజయ్య సార్ నరసింహ చారి సార్ గణేశ్ సార్ వెన్నెల మేడం వీరేశ్ సార్ వెంకన్న సార్ సుశాంత్ సార్ పాల్గొని జయప్రదం చేశారు



## గణేశుని వద్ద మహా అన్న ప్రసాద వితరణ,ఏఖాహం



**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద బుధవారం రోజున వినాయకునికి మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్ఛనల మధ్య కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ పూజారి నిఖిల్ శర్మ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు. అలాగే గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు వినాయకుని మండపం వద్ద అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి గీతాలు ఆలపిస్తూ 24 గంటల (ఏఖాహం) భజన సంకీర్తనలు చేశారు.అనంతరం కాటారం గ్రామానికి చెందిన బొమ్మ సరోజన - మల్లారెడ్డి పుణ్య దంపతుల సహాయ సహకారాలతో గణపతి మండపం వద్ద మహా అన్న ప్రసాద వితరణ చేసారు.సుమారుగా ఐదు వందల మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఈ మండపం వద్ద ప్రతి రోజు ఒక కార్యక్రమం నిర్వహించ బడుతుందని కమిటీ సభ్యులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,భజన బృందాలు,హనుమాన్ భక్తులు,గ్రామ ప్రజలు,పుర ప్రముకులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని మండపం వద్ద సహస్ర దీపోత్సవం



**కాటారం,సెప్టెంబర్ 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి గ్రామంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఎనిమిదవ రోజున గణపతి మండపం వద్ద భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు,కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు.సాయంత్రం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని గణపతి మండపం ముందు పలు రకాల దీపాలతో వివిధ రకాల రూపాలతో చూడ ముచ్చటగా దీపాలు వెలిగించి సహస్ర దీప అలంకరణ చేశారు.పూజ అనంతరం పూజారి వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లికట్ట గ్రామస్తులు



**కల్వకుర్తి,సెప్టెంబర్3,నవభూమిన్యూస్:–** కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం రోజు హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ఉప్పల వెంకటేష్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందిఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ,గ్రామబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భీమయ్య గౌడ్,బలగం కేశవులు,కంఠం రవి, మట్ట స్వామి గౌడ్,తిరుపతయ్య, యాదయ్య,చంద్రయ్య,బాల్ చెన్నయ్య,తిరుపతి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**కల్వకుర్తి,సెప్టెంబర్ 3,నవభూమిన్యూస్ కల్వకుర్తిప్రతినిధి:–** యువత స్వయంకృషితో ఎదగాలని రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని కడ్తాల్ గ్రామంలో శారద చందర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ టీ స్టాల్ ను దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎవరి మీద ఆధారపడకుండా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా శారద చందర్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయకులు పాండు లక్ పతి రామచందర్ హరియా శ్రీను లక్ష్మణ్ కోటియా మహేష్ నరేష్ మల్లేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

